కర్నూలు | నంద్యాల
వార్త
20 నవంబర్ 2025 గురువారం పేజీలు 4

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**- మెగా చెక్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే**

**గడివేముల, నవంబరు19, ప్రభాతవార్త;**

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గడివేములలో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద అన్నదాతల పెట్టుబడి సాయం రెండో విడతల విడుదల సందర్భంగా ఎమ్మెల్యే చేతులమీదుగా మెగా చెక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాలకు సేవ చేయడం మా బాధ్యత అని చెప్పారు. మండలంలో 6469 మంది



రైతులకు రూ.4.43 కోట్లు ఆధార్ లింక్డ బ్యాంకు ఖాతాలకు నిధులు జమ అయ్యాయన్నారు. ఇందులో పీఎం కిసాన్ ద్వారా రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.5 వేలు కలిపి మొత్తం రైతు ఖాతాకు రూ.7 వేలు చొప్పున జమ అవుతున్నాయన్నారు. రైతులు ఈ మొత్తాన్ని పంటల సాగుకై వినియోగించుకోవాలని సూచించారు. ఎవరికైనా అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ డబ్బులు జమ కాకుంటే రైతుసేవా కేంద్రంలో ఫిర్యాదు చేయాలన్నారు. రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. అలాగే ఓర్వకల్ మండలంలో కూడా ఎమ్మెల్యే చేత మెగా చెక్‌ను విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డీపీఓలో కార్తీక మాస వనభోజన మహోత్సవం..!

**: ఉసిరి చెట్టుకు పూజల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, నవంబర్ 19, ప్రభాతవార్త :**
కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ పరిపాలనా విభాగం ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరై ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం పోలీసు మినిస్టీరియల్ సిబ్బందితో కలిసి ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే మంచి జరుగుతుందనే నమ్మకంతో, కుటుంబసభ్యులతో కలిసి ఇటువంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, డిఐజి కార్యాలయం మేనేజర్ రత్నప్రకాష్, కర్నూలు డిపిఓ ఎఓ విజయలక్ష్మీ, ఎపిఎస్పీ 2వ బెటాలియన్ ఎఓ దేవి, సూపరింటెండెంట్‌లు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



# గోరంత అనుమతి.. కొండంత..అవినీతి..!



- అడ్డు అదుపు లేని మట్టి మాఫియా
- గ్రామాల్లోనే దందా అధికం..!
- అధికారులు, రాజకీయ నేతల అండ..!?
- జరిమానాతో సరిపెట్టి..!
- (మామూలు)గా తీసుకుంటున్న.. మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారులు..?

మట్టి మాఫియా రెచ్చిపోతోంది.. కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, ఆదోనితో పాటు కర్నూలు, కల్లూరు మండలాల్లో మట్టి దందా యథేశ్చగా కొనసాగుతోంది. గోరంత అనుమతులు పొంది కొండంత మట్టిని తవ్వేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడంతో కొందరు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా దందా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండడంతోనే ఈ దందా కొనసాగుతోందని తెలుస్తోంది. ఎమ్మిగనూరు మండలంలోని మాస్ మన్ దొడ్డి, హనుమాపురం కొండ, పరుమాన్ దొడ్డి గ్రామాల్లో మట్టి మాఫియాకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. అధికారుల దృష్టికి సమాచారం వెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండాపోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి అధికారులే భారీగా గండి కొడుతున్నారనే ఆరోపణలున్నాయి.



2లో

**కర్నూలు నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి :**

**గ్రామాల్లోనే దందా అధికం..!**
జిల్లాలో అన్ని మండల ప్రాంతాల్లోని గ్రామాల్లో ఈ మట్టి దందా జోరుగా సాగుతోంది. అదేవిధంగా కర్నూలు పట్టణ పరిసరాలలో నన్నూరు, తడకన పల్లి, యదేశ్చగా కొనసాగుతోంది. కోట్ల రూపాయల పకృత సంపదను కొల్లగొడతున్న సంబంధిత అధికారులు కన్నెత్తి చూడక పోవడం వారిఅవినీతికి అద్దం పడుతోంది. ఇక ఎమ్మిగనూరు నియోజక వర్గంలో అయితే మాస్ మన్ దోడ్డి గ్రామ శివారులో జేసీబీలు లీజ్ కు తీసుకుని వాటి సాయంతో మట్టిని తవ్వి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో నూతన గృహ నిర్మాణా లకు, ప్రభుత్వ కార్యాలయాల పనులకు యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. రోజు పదుల సంఖ్యలో టిప్పర్లతో, ట్రాక్టర్లలో మట్టి తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1100 వరకు వసూలు చేస్తూ లక్షలు గడిస్తున్నారు. ఏకంగా అధికారుల ఎదుట నిర్మాణాలకు మట్టి అక్రమంగా తరలిస్తున్నా.. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనేఆరోపణలు ఉన్నాయి.

**ప్రభుత్వాదాయానికి గండి..!**
మండలంలో మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల నుంచి మట్టిని తరలించాలన్నా లేదా ప్రైవేట్ భూమిని చదును చేయాలన్నా రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూమిలో తవ్వకాలు జరపాలంటే మైనింగ్, రెవెన్యూ అధికారుల నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అందుకు కొంత నగదును ప్రభుత్వానికి సేల్ రూపేనా చెల్లించాలి. అయితే ఇలాంటిదేమి లేకుండా దర్జాగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు అనడానకి ఈ ఫోటో లో సగం కొండను తవ్వేసిన దృశ్యమే ఇందుకు సాక్ష్యంగా చెప్పవచ్చు.

**అధికారులు, రాజకీయ నేతల అండ..?**
మట్టిదందాపై మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినప్పటికీ పట్టించుకోకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. మట్టి మాఫియాను వదిలిపెట్టడం వెనుక అధికారులు ముడుపులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## మార్కెట్ యార్డ్ ను సందర్శించిన.. కేంద్ర బృందం

**కర్నూలు, నవంబర్ 19 ప్రభాతవార్త;**
కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డును కేంద్ర వ్యవసాయ శాఖ ప్రతినిధుల బృందం సందర్శించింది. ఉల్లిగడ్డల ఉత్పత్తి పరిస్థితులపై ప్రత్యక్షంగా రైతులతో మాట్లాడి వివరణలు సేకరించారు. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులు, నాణ్యత ఆధారంగా ధరల మార్పులు, ప్రభుత్వ సాయంపై ప్రతినిధులు సమగ్ర సమాచారం పొందారు. రైతులు మంచి ధరలు పొందేందుకు పాటించాల్సిన పంట నిర్వహణ పద్ధతులు, నిల్వ సదుపాయాల మెరుగుదల, మార్కెట్‌కు సమయానుసారంగా తగిన పరిమాణంలో ఉల్లిగడ్డల రవాణా వంటి అంశాలపై అధికారులు సూచనలు అందజేశారు. అలాగే ఉత్పత్తులకు నష్టం కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ ఏడి నారాయణమూర్తి మార్కెట్ యార్డు కమిటీ కార్యదర్శి ఆర్ జయలక్ష్మి కేంద్ర ప్రతినిధుల బృందం వెంట యార్డులో రైతులు తెచ్చిన పంటలను చూపించి అన్ని అంశాలపై బృందానికి తెలిపారు. ప్రతినిధుల సందర్శన రైతుల్లో నమ్మకాన్ని పెంచి, మార్కెట్‌లో మంచి లాభాలు సాధించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## సెల్‌ఫోన్‌కు నెలవు.. పాఠాలకు సెలవు..!

- సెల్‌ఫోన్‌లో మాట్లాడటమే సరిపోతోంది..
- తరగతి గదుల్లో పాఠాలు చెప్పేందుకు సమయమేది..
- ఉపాధ్యాయుల తీరుపై తల్లిదండ్రుల ఆందోళన..



సెల్‌ఫోన్ ప్రభావంతో పిల్లలు పాడవుతున్నారని వారి చేతికి సెల్‌ఫోన్ ఇవ్వరాదని, ముఖ్యంగా సెల్‌ఫోన్‌కు బానిస అవుతే పిల్లలపరిస్థితి దయానీయంగా మారుతుందని ప్రతి ఉపాధ్యాయుడు పిల్లల తల్లిదండ్రులకు చెబుతున్నారు..అయితే ఇందుకు విరుద్ధంగాఉపాధ్యాయులే సెల్‌ఫోన్‌తో మాట్లాడుతుండడంతో పాఠాలను చెప్పలేక పోతున్నారని పలు పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులుఆందోళన చెందుతున్నారు..పాఠశాలకు వచ్చినప్పటి నుండి ఉపాధ్యాయులు ముఖ చిత్రం అంటూ, ముఖ హాజరు అంటూ, ఇంకాపలు విషయాలతో బిజిగా ఉంటున్నారు..కానీ ఇదే అదునుగా భావించి ఉపాధ్యాయులు నిత్యం సెల్‌ఫోన్‌లో మాట్లాడుతుండడంతో ఇకపాఠాలు సరిగా జరగడం లేదని తెలుస్తోంది..

**కోసిగి, నవంబరు 19, ప్రభాతవార్త**
కోసిగి మండలంలోని చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్‌తో మాట్లాడడమేసరిపోతోందని, పాఠాలు చెప్పేందుకు సమయమేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు..కాగా మండల కేంద్రానికిదూరంగా ఉంటున్న పాఠశాలల్లో రోజు వారి యాప్‌లతో రకరకాల సమాచారం అప్‌లోడ్, డౌన్‌లోడ్‌ల పేరుతో ఉపాధ్యాయులునిరంతరం వ్యక్తిగత ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయిస్తునట్లు తెలుస్తోంది.. కొందరు ఉదయం హాజరు మ్యాపింగ్ అయిన తరువాత బయటకు వెళ్లిపోయి.. తిరిగి సాయంత్రం మ్యాపింగ్ సమయానికి వస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. .ఇటీవలనూతనంగా పలు పాఠశాలలకు ఉపాధ్యాయులుగా వచ్చిన యువ టీచర్లు ఎప్పుడు కూడా సెల్‌ఫోన్‌లోనే కాలం గడుపుతున్నట్లుసర్వత్ర గుసగుసలు వినిపిస్తున్నాయి..కొన్ని పాఠశాలల్లో ప్రతి రోజు ఉదయం అసెంబ్లీ కూడా నిర్వహించడం లేదని తెలుస్తోంది..ప్రస్తుతం జరిగే పరీక్షల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నట్లు, బెంచీలు పక్కపక్కనే ఉండడంలో ఇప్పటి నుండే మాస్ కాపీయింగ్‌కులలవాటు పడుతున్నట్లు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..ఇక పాఠశాలల్లో జాతీయ ఐక్యత దినోత్సవం, అమరవీరుల దినోత్సవం, సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా ఆ కార్యక్రమాల ఊసే కనిపించడం లేదు.ఇలాంటి యాక్టివిటి కూడా నిర్వహించ లేదన్నట్లు తెలుస్తోంది.. పాఠశాలల్లో సెల్‌ఫోన్‌తో పనిలేని విధానం రావాలని పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు.. అయితే గత సంవత్సరంలో పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతం ఘనసీయంగా పడిపోవడం ఈసెల్‌ఫోన్ కారణమయితే ఉపాధ్యాయుల కొరత కూడా మరోకారణం అయింది.. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలల వైపు దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పాఠశాల యాజమాన్య కమిటి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు..

## రహదారి ప్రమాదాల నివారణకు.. చర్యలు

**: బ్లాక్ స్పాట్స్ వద్ద ఒక నెలలోపే బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్**
**: త్వరిత గతిన అప్రోచ్ రోడ్ల నిర్మాణం, ఇల్యూమినేషన్ పనులు**

**కర్నూలు, నవంబర్ 19, ప్రభాతవార్త :**
రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా అవసరమైన నివారణ చర్యలను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ఆమె ముఖ్యాంశాలను సూచించారు. బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించిన ప్రాంతాల్లో బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్‌ను నెలలోపు ఏర్పాటు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు సూచించినట్లుగా అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, మొత్తం 147 చోట్ల ఇల్యూమినేషన్ ఏర్పాటు వెంటనే పూర్తిచేయాలని సూచించారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లలో బ్లైండ్ కర్వ్‌ల వద్ద రెండు నుంచి మూడు నెలలకు ఒకసారి బుష్ క్లియరెన్స్ చేయాలని, ఎండిపోయిన చెట్లను తొలగించాలని కలెక్టర్ ఎస్‌ఈలకు సూచించారు. ఎల్లమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను డిసెంబర్ 10లోపు పూర్తిచేయాలని, పెద్దపాడు-హైదరాబాద్ ఎన్హెచ్ లింక్ కోసం ప్రతిపాదించిన ఔటర్ రింగ్ రోడ్ ప్రణాళికను రివైజ్ చేసి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆటోల్లో వెనుక వైపు ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకునే ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని డిటిసిని ఆదేశించారు. మోటర్ వెహికల్ యాక్సిడెంట్ ఫండ్ ద్వారా ప్రమాద బాధితులకు ఏడు రోజుల్లోపు రూ. 1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ



పథకం ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్పోర్ట్ డిటిసిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పిస్తా హౌస్ నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు ఇల్యూమినేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, హైవే అధికారులకు ఆదేశించారు. చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాద స్థలంలో దెబ్బతిన్న డివైడర్‌ను తక్షణం పునర్నిర్మించాలని నేషనల్ హైవే శాఖను కోరారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్‌ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిటిసి శాంత కుమారి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్‌ఈ వేణుగోపాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ డివిజన్‌లో రెచ్చిపోతున్న.. అటవీ స్మగ్లర్లు..!

**: అడవి పందుల మాంసం జోరుగా విక్రయాలు**
**: పాతమాడుగులలో విచ్చలవిడిగా.. వన్యప్రానులపై వేట**

2లో



**ఆత్మకూరు, నవంబర్19, ప్రభాతవార్త:**
వన్యప్రాని అటవీ డివిజన్‌లో రోజు రోజుకు స్మగ్లర్లు రెచ్చిపోతున్న తీరుపై అటవీశాఖ అధికారులకు అంతు చిక్కడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో అడవి పందుల మాంసం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో పట్టుతప్పుతున్న సిబ్బంది పాలన అని చెప్పవచ్చు. ఉన్నతాధికారుల ఆదేశాలను దారి తప్పించే విదంగా అటవీశాఖ సిబ్బంది పనిచేస్తున్నట్లు సమాచారం. పాతమాడుగుల సమీపంలో విచ్చలవిడిగా వన్యప్రానులపై వేట రహస్యంగా కొనసాగిస్తున్నట్లు వన్యప్రానుల ప్రేమికులు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించడం కళాజాత ఏర్పాటు వీటిన్నంటిని మైమరిపించే విదంగా అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పవచ్చు. ప్రస్తుతం డివిజన్ పరిధిలో సిబ్బంది పనితీరు ఎలా ఉంది అటవీశాఖలో వేట ప్రతిరోజు కొనసాగించేందుకు కారణాలు తెలియడం లేదు. గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు రేంజ్‌లో అడవి పంది తల్లిపిల్లను వేట కొనసాగించి తరళిస్తున్న..

## మంత్రివర్గమంతా.. పెద్ద కూలీలుగా పనిచేస్తున్నాం

- భవిష్యత్తు కోసం పనిచేసే నాయకుడు చంద్రబాబు
- మూడేళ్ళల్లో రాయలసీమ అన్ని ప్రాజెక్టుల పనులను ప్రారంభిస్తాం
- పేదరికంలో ఉన్న డ్వాక్రా మహిళలే నాకు ఆర్థికమంత్రిగా ఆదర్శం
- రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



**బేతంచెర్ల, నవంబరు 19, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కూటమిని నమ్మి వేసిన ఓటుతోనే మంత్రివర్గ మంతా మీ కోసం పెద్ద కూలీలుగా పనిచేస్తున్న ప్రభుత్వం మాది అని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో జరిగిన రెండవ విడత అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డితో పాటు కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు ఆర్థికమంత్రి పయ్యావులకు ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పయ్యావుల మాట్లాడూతూ రాష్ట్రంలో పేదరికంలో ఉన్న మహిళలు, డ్వాక్రమహిళలు ప్రతినెల 7వ తేదిన తామూచేసిన అప్పును చెల్లించేందుకు ఎంత ప్రయతి స్తారో ఆర్థికమంత్రిగా రాష్ట్రంలో ప్రతినెల 1వ తేదిన పెన్షన్లు, వేతనాలు చెల్లించేందుకు అంతే వ్యయప్రయాసాలతో పనిచేయాల్సి వస్తోందని వారు ఎలా పొదుపు చేస్తారో నేను ఆర్థికమంత్రిగా పొదుపు చేయాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఖాజాన ఖాలీగా ఉన్న అన్నిరకాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 ఏళ్ళ వయసులో అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. ఇచ్చిన ప్రతిహామిని నేరవేర్చేందుకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఇచ్చిన ప్రతిహామిని ఒకొ క్కటిగా నెలవేరు ్చకుంటూ వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగా సాగునీరు. తాగునీరు వచ్చేందుకు మంత్రి సహకారంతో ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు కోట్ల రాఘవేంద్రారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, వాల్మీకి కారొ ్పరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, పరిశీలకులు కెసి హరి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ, ఆర్డీఓ నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్, సర్పంచ యుగంధర్‌రెడ్డి, నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, ఎరుకల చెరువు శివ, వర్ధన్‌రెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్, చంద్రశేఖర్‌రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి, సొసైటి ప్రసిడెంట్ ఉన్నం చంద్రశేఖర్, పలువురు నాయకులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన.. ఎంపీ బస్తిపాటి

**కర్నూలు నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి :**
కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు ...ఢిల్లీలో వినియోగదారుల వ్యవహారాలు,



ఆహారం మరియు ప్రజా పంపిణీ పై నిర్వహించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ, అనంతరం మంత్రి కార్యాలయం లో ఆయనతో సమావేశమయ్యారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు జిల్లాలోని ఆహార శాఖ కు సంబంధించిన పలు అంశాల పై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తో చర్చించారు..

## నంద్యాల జిల్లాలో అన్నదాత.. పియంకిసాన్ కింద.. రూ 139.71 కోట్లు లబ్ది



**నంద్యాల, నవంబరు 19,ప్రబాతవార్తప్రతినిధి**
రాష్ట్రప్రభుత్వం కేంద్రవ పియం కిసాన్ నిధులతో కలిపి అన్నదాత సుఖీభవా కింద రైతుకు 139.71 కోట్లను బుధవారం విడుదల చేసిందని రాష్ట్ర అర్థిక మంత్రి పయ్యావులకేశవ్, యంయల్ఎ కోట్లు సూర్య ప్రకాశ్‌రెడ్డి జిల్లా కలెక్టరు రాపకుమారి వెల్లడించారు. బుదవారము జిల్లాలోని బేతంచెర్లలో అన్నదాతసుఖీభవ, పియంకిసాన్ పథకమును మంత్రి, యంయల్ఎ కలెక్టర్లు ప్రారంబించి రైతులకు చెక్కుల రూపములో అందించారు. ఈసందర్బంగా నంద్యాల జిల్లాలో 7 నియోజక వర్గాల వారిగా నంద్యాల నియోజవర్గంలో అన్నదాత సుఖీబవ రైతుల సంఖ్యం 12953మంది కాగా వారికి రూ 5000 ప్రకారము రూ 6.48కోట్లు లబ్దిచేకూరింది, అలాగే పియంకిసాన్ కింద 11546మంది రైతులుండగా వారికి రూ 2000ప్రకారము రూ 2కోట్ల31లక్షలు లబ్ది చేకూరింది. అలాగే నందికోట్కూరు నియోజ వర్గంలో అన్నదాత సుఖీబవ కింద రైతలు 36734 మంది కాగా వారికి రూ 5000 ప్రకారము రూ 18.37 కోట్లు ఖాతాల్లో జమచేశారు,. అలాగే పియంకిసాన్ కింద 32879 మంది రైతులుండగా వారికి రూ 2000 ప్రకారము 6.57కోట్లు జమ చేశారు. అలాగే శ్రీశైలం నియోజక వర్గంలో అన్నదాత సుఖీభవ కింద 25018 మంది రైతులుండగా వారికి రూ5000 రూ 12.51కోట్లు జమ చేశారు పియింకిసాన్ కింద 22859 రైతులకు రూ 2000 ప్రకారం 4.57కోట్లు జమ అయింది. డోన్ నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కింద 35011మంది రైతులకు గాను రూ 5000 ప్రకారము రూ17కట్లో 51లఓలు రైతుల బ్యాంకు ఖాతాలో జమచేశారు పియంకిసాన్ కింద..

• వివరాలు 2లో

# రైతులు సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**– యాగంటి పల్లె కృషి విజ్ఞానకేంద్రంలో అన్నదాత సుఖీభవ నిధుల ప్రత్యక్ష ప్రసారం**



**బనగానపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:** బనగానపల్లె గుత్తిరోడ్డులో ఉన్న యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పిఎం కిసాన్ 21వ విడత నగదు బదిలీ, అన్నదాత సుఖీభవ నగదు బదిలీ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ధనలక్ష్మీ ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్ కెవికె అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్‌యార్డు చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంగా అందిస్తున్న పిఎం కిసాన్, మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రూ.7 వేలు ప్రతి రైతుకు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులందరు ప్రకృతి లేదా సేంద్రియ వ్యవసాయ విధానాలను పాటించి రసాయన ఎరువులపై పెట్టె ఖర్చు తగ్గించి నేల మరియు మనుష్యుల ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. కోవెలకుంట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్ మాట్లాడుతూ మండలాల వారిగా లబ్దిదారుల వివరాలు తెలిపారు. అనంతరం కెవికె శాస్త్రవేత్తలు భూసార అధారిత ఎరువుల యాజమాన్యం నవధాన్యాల సాగు ద్వారా నేల ఆరోగ్యం పప్పుధాన్యాల సాగు రెండెంచల్లో కోళ్ళు, పొట్టేళ్ళ పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సాంకేతిక ప్రదర్శన ఏర్పాటుచేసి నూతన రకాల విత్తనాలు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శించారు. డిప్యూటి డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొండు భూషన్న, తహశీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, ఎంపీడివో నాగరాజు, ఏవో సుబ్బారెడ్డి, సురేష్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ కెవికె అనిల్‌కుమార్‌రెడ్డి, కోరమండల్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అటవీ డివిజన్‌లో రెచ్చిపోతున్న.. అటవీ స్మగ్లర్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సమాచారం అధికారులు దృష్టి సారించారు. అడవిలోకి వెళ్లి బయటికి వచ్చేంత వరకు స్మగ్లరులను, వేటగాళ్లను పట్టుకోవడంలో అటవీశాఖ సిబ్బంది విఫలమైందనే విమర్శలు గ్రామీణ ప్రాంత ప్రజలు అధికంగా విమర్శిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో వన్యప్రానులకు పోంచి ఉన్న ప్రమాదంగా మారిందని చెప్పవచ్చు. స్మగ్లరులను వేటగాళ్లను నివారించే దిశగా అటవీశాఖ అధికారులు దృష్టి సారించలేని విదంగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వేటగాళ్లను అదుపు చేయలేక పోవడం అటవీశాఖ పూర్తి వైఫలం చెందిందని గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్దఎత్తున్న ఆశాఖపై విమర్శలు చేస్తున్నారు.

## గోరంత అనుమతి.. కొండంత..అవినీతి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మట్టి మాఫియాకు రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. **జరిమానాతో సరిపెట్టి..!** గ్రావెల్ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కూడా పట్టించుకున్న పాపానపోవడం లేదనే విమర్శలున్నాయి. పట్టుబడిన వాహనాలకు అధికారులు జరిమానాలతో సరిపెట్టడంతో.. దీంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మైనింగ్, రెవెన్యూ, ఆటవీ ఇలా ఏ ఒక్క శాఖ కూడా మట్టి మాఫియాను కట్టడి చేసే ప్రయత్నం చేయలేదు. గ్రావెల్ తవ్వడం, అమ్ముకొని డబ్బు సంపాదించడం అత్యంత సులభంగా మారడంతో అనేకమంది అధికారపార్టీ నాయకులు దీన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారు. కొండలు పిండి చేయడంతో పర్యావరణం దెబ్బతింటోంది. ఉన్నతాధికారులైనా స్పందించి గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నంద్యాల జిల్లాలో అన్నదాత.. పియంకిసాన్ కింద.. రూ 139.71 కోట్లు లబ్ది

**(మొదటి పేజీ తరువాయి ) :** 30618 మంది రైతులుండగా వారికి రూ 2000 చొప్పున రూ 6.132కోట్లు జమ చేశారు. పిన్యం నియోజక వర్గంలో అన్నదాత సుఖీభవాకింద 12691మంది రైతులకు గాను రూ 5000ప్రకరాము రూ 6.35కోట్లు, పియంకిసాన్ కింద 11855మంది రైతులకు గాను రూ 2000 ప్రకారము2.37కోట్లు బ్యాంకు ఖాతాలో వేశారు. అలాగే ఆళ్లగడ్డ నియోజక వర్గంలో 42981మంది రైతులు అన్నదాత సుఖీభవ కింద రూ 5000 ప్రకారము రూ 21.49 కోట్లు జమ చేశారు పియిం కిసాన్ కింద 32228 మంది రైతులకు గాను రూ 2000ప్రకారము రూ 7.61కోట్లు బ్యాంకులో జమ అయింది. బనగానపల్లె నియోజకవర్గంలో అన్నదాత సుఖీబవ కింది 40664మంది రైతులకు రూ 5000ప్రకారము రూ 20.33కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ అయింది, పియిం కిసాన్ కింద 73725 మంది రైతులండగా వీరికి రూ 2000ప్రకారము రూ 7,10కోట్లు బ్యాంకుల్లో జమ చేశారు. అలా మొతనంత 206052 మంది రైతులకు అన్నదాత సుఖీభవాకింది రూ 103.03కోట్లు పియంకిసాన్ పథకముకింద 183543మంది రైతులకు గాను రూ 2000 ప్రకారము రూ 30కోట్ల68లోలు అయా రైతుల ఖాతాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పేరున బ్యాంకుల్లో సమ చేశారని వారు చెప్పారు.

## చంద్రబాబునాయుడితోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**హొళగుంద, నవంబరు19, ప్రభాతవార్త;** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్య పడుతుందని హొళగుంద మండల కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా మండలకేంద్రమైన హొళగుందలలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, టీడీపీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, సీనియర్ నాయకులు దుర్గయ్య, అబ్దుల్, సుభాన్, తదితరులు మాట్లాడుతూఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని హొళగుంద మండల పరిధిలోని రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ హయాంలో మండల పరిధిలో చిన్నహ్యాట రోడ్డు, హొన్నూరు క్యారవు రోడ్డు, గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణాలతో మండల అభివృద్ధివైపు దూసుకెళ్తుందని హర్షం వ్యక్తం చేశారు. మండలంలో తీవ్ర సమస్యగా మారిన ధణాపురం రోడ్డు నిర్మాణం పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. హొళగుంద మండల అభివృద్ధికి చర్యలుఉ తీసుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్‌లకు ప్రజలు, కూటమి నాయకుఉలు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు ముద్దనగౌడ్, జనసేన మండల కన్వీనర్ అశోక్, కో కన్వీనర్ వరాల వీరేష్, బీజేపీ నాయకులు మహేష్, టీడీపీ టౌన్ అధ్యక్షులు అయ్యప్ప, సీబీఎన్ ఆర్మీ మోయిన్, ఆలూరు వలి, శశలి, అమాన్, అబ్దుల్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిరైతుకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు జమ



**దేవనకొండ, నవంబరు19, ప్రభాతవార్త;** అర్హులైన ప్రతిరైతుకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు జమ అవుతాయని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి పేర్కొన్నారు. బుధవారం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం యొక్క రెండో విడతల నిధుల విడుదల కార్యక్రమం స్థానిక కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు చూపించారు. ఏఓ మాట్లాడుతూ ప్రతి అర్హతల గల రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ సాయం మూడు విడతలుగా అందుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.7 వేలు, రబీ సీజన్‌లో రూ.7 వేలు, వేసవి సీజన్‌లో రూ.6 వేలు చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. భూమిలేని కౌలు రైతులకు మొదటి విడతలో నిధులు లభించకపోయినా రబీ మరియు వేసవి సీజన్లలో చెరో రూ.10 వేలు చొప్పున జమ అవుతాయన్నారు. దేవనకొండ మండలంలో ఈ పథకం ద్వారా 15,220 మంది రైతులకు రూ.10,65,40,000 నిధులు జమ కానున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ టీడీపీ నాయకులు ఆకుల వీరేష్, మాల బండ్లయ్య, తిమ్మయ్య, జనసేన నాయకులు ఉచ్చీరప్ప, రామాంజనేయుఉ, నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రంగన్న, మల్లికార్జున, అబ్దుల్‌సలాం, వీఏఏలు కళావతి, హసీనా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్‌యూ రిజిస్ట్రార్‌ను తొలగించాలి

**–ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ, ఆర్‌పిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వీసీ చాంబర్ ముట్టడి**

**కర్నూలు విద య, నవంబరు 19, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఆర్‌యూ రిజిస్ట్రార్‌ను తొలగించాలని ఏఐఎస్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్‌కుమార్, ఆర్‌పిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజులు పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ యూనివర్సిటి రిజిస్ట్రార్ వివాదాలకు వర్సిటినినిలయంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుబంధ బిఈడి కళాశాలల అవినీతి అక్రమాలకు వత్తాసు పలుకుతూ యాజమాన్యల అడుగు జాడలకు మడుగులు వత్తుతూ యూనివర్శిటి పరువును రోజు రోజుకు దిగజారుస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల అదేశాలను బేఖాతరు చేస్తు నేను చెప్పిందే వేదవాక్యం అంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే వీసీ ఉన్నతాధికారులు స్పందించి యూనివర్శిటి రిజిస్ట్రార్‌ను తొలగించాలని వీసీకి వినతిపత్రం సమర్పించారు. అవినీతికి పాల్పడుతున్న వారిని తొలగించనిపక్షంలో వరుసగా అందోళనకు సిద్దంగా ఉన్నామని వారు హెచ్చరించారు.యూనివర్శిటి నాయకులు, అలీ, రాము, భూపాల్,సాయి, బాలాజీ, మునీంద్ర, శ్రీనాథ్, మధు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుకీభవ నిధులు



**కొత్తపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:** రైతుల ఖాతాల్లోకి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధులు బుధవారం లబ్దిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయని మండల వ్యవసాయ అధికారి అమిరున్నిసా బేగం తెలిపారు. ఆమె బుధవారం మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 6093 మంది రైతులకు అన్నదాత సుఖీభవ లబ్దిదారులకు లబ్దిపొందుతున్నారు. 3.05 కోట్ల రూపాయలు, పిఎం కిసాన్ కింద రూ.1.17 కోట్లు మొత్తం రూ.4.21 కోట్లు లబ్దిపొందుతారన్నారు.

## లెప్రసీ సర్వేను వేగవంతం చేయండి



**గడివేముల, నవంబరు19, ప్రభాతవార్త;** వైద్య సిబ్బంది లెప్రసీ సర్వేను వేగవంతం చేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డా.శారదభాయి ఆదేశించారు. బుధవారం ఆమె స్థానిక పీహెచ్‌సీ సెంటర్‌ను సందర్శించి వైద్య సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ప్రతి ఆశావర్కర్, మేల్ వలంటీర్లు తప్పనిసరిగా ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు సర్వేలో పాల్గొనా లన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద ఉన్న మచ్చలను గుర్తించాలన్నారు. ప్రతి ఆశ ఒకటి, రెండు సస్పెక్టెడ్ కేసులను గుర్తించాలన్నారు. కేసులను మెడికల్ ఆఫీసర్ నిర్ధారిస్తారన్నారు. స్పర్శలేని మచ్చల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. డాక్టర్లు షాహలంబాషా, సీహెచ్ఓ మార్గరేట్, షాహలంబాషా, సీహెచ్ఓ మార్గరేట్, వైద్య సిబ్బంది సర్వేశ్వరమ్మ, హెల్త్ సూపర్‌వైజర్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఆస్పరిలో నీటి శుద్ధ జల కేంద్రం ప్రారంభం



**ఆస్పరి, నవంబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో గ్రామ పంచాయితీ, సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని బుధవారం ఎంపిడివో గీతావాణి, తమాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, సిఐ గంగాధర్‌లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతు గ్రాఆమంలో ప్రజలకు రూ.2 లకే బిందె నీరు అంధించడం జరుగుతుందన్నారు. 100లకు ఒక్క స్మార్ట్ కార్డు ఇచ్చి దాని ద్వారా రూ.2లు చొప్పున ఒక బిందె నీరు పట్టుకోవచ్చు అన్నారు.రూ5 నుండి రూ.10లకు వరకు తీసుకుంటున్నారని దీని ద్వారా ప్రజలకు తక్కువ ధరకే మంచి శుద్ధి చేసిన జలం అంధిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని తెలిపారు. సర్పంచ్ రాధమ్మ అథధికారు, వార్డు మెంబర్లుకు శాలువాలు కప్పి పూలమాల లతో సన్మానింఆరు.పచాయితీ కార్యదర్శి విజయరాజు, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వార్డు మెంబర్లు ఆలీభాష, మహేష్, శ్రీదేవి, రామేశ్వరీ, వెంకటరాముడు, హంపయ్య, లక్ష్మిదేవి, క్రిష్ణమూర్తి, గ్రామ పెద్దలు ఎస్.తిమ్మన్న, మూలింటి రాఘవేంద్రచ కేశవరెడ్డి, తిప్పయ్య, గఫూర్,నరసప్ప, నాగన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో గిరిజనులకు అవమానం

**తుగ్గలి, నవంబరు 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామంలో బుధవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండవ విడద నిధుల విడుదల చెక్కులకు సంభంధించి ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో టిడిపి శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ, మండల జిలా , రాష్ట్రస్థాయికి సంభంధించిన టిడిపికి చెందిన గిరిజన నాయకులలో ఏ ఒక్కరిని సంభంధిత వ్యవసాయ అధికారులు స్టేజీ పైకి పిలవక పోవడం వారికి మాట్లేదేదుకు అవకాశం కల్పించక పోవడం శోచనీయమని, చాల ధుర్మార్గమనిఇది గిరిజన మడలంలో గిరిజన టిడిపి నాయకులకు జరగడం మరింత దురదృష్టకరమని సూర్యతాండాకు చెందిన టిడిపి సీనియర్ గిరిజన నాయకులు తిరుపాల నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజనులపై కొంత మంది అధికారులు వివక్షతను చూపుతున్నారని ఇది సహించరానిదని విమర్శించారు. మరికొంత మంది అధికారులు టిడిపిలో ఎలాంటి పదవి లేని వారిని నిన్న మొన్న పార్టీలోకి వచ్చిన వారిని అర్హత అనుభవంలేని వారిని స్టేజిపైకి పిలవడం వారికి మాట్లాడేందుకు అవకాశం కల్పించడం హాస్యాస్పధంగా ఉందని ఎద్దేవ చేశారు.

## బాల బాలికలకు రక్షణగా శక్తియాప్



**నంద్యాల హాస్పటల్, నవంబరు 19, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ జావలి అల్ఫాన్స్ ఉత్తర్వుల మేరకు పాణ్యం మండలం సుగాలిమెట్ట తండాలోని ఏపి మోడల్ హైస్కూల్‌ను తనిఖీ చేసి అక్కడి విద్యార్థులకు శక్తి యాప్ గురించి శక్తి యాప్ నెంబరు 7993485111 తెలిపి సైబర్ క్రైమ్ 1930 చైల్డ్‌వెల్ఫేర్ 1098,ఉమెన్‌వెల్ఫేర్ 181 ఎమర్జెన్సి కాల్స్ అయినా 112 బాల్య వివాహాలు గురించి వివరించారు. శక్తి టీం యాప్ ప్రాముఖ్యతను తెలిపి ప్రతి అమ్మాయి ఇంటికి వెళ్ళిన తరువాత తమ మొబైల్లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానం గురించి తెలిసే విధంగా శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి అవేర్నెస్ ప్రోగ్రాం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, రఫీ,, మోడల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఝాన్సీలక్ష్మిబాయి 197వ జయంతి



**కొత్తపల్లె, నవంబరు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోకవరంలో ఉన్న భక్తకన్నప్ప గురుకుల అవాసంలో రాణి ఝాన్సీలక్ష్మిబాయి 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీ నరసింహారావు, రామకృష్ణ, బిజి వెంకటరమణలు ఝాన్సీ లక్ష్మీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారు మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి ఝాన్సీ అనే రాజ్యానికి పరాయి పాలకుల అణిచివేతపై తిరుగుబాటు జరిపి మాతృభూమి వసంతం కోసం భారతవీరుల పోరాటం ప్రారంభించిందన్నారు. అంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా మొదట భర్త స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిడ్జీ అర్మిని గడగడలాడించిన ధీర వనిత అన్నారు. ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయారన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**అవుకు రూరల్, నవంబరు 19, ప్రభాతవార్త:** భారత దేశ తొలి మహిళా ప్రధామంత్రిగా దేశానికి సేవలు అందించిన ఇందిరాగాంధీ జయంతిని గ్రంధాల ఇంచార్జీ పి రామదాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయకుమారిలు పాల్గొని భారతదేశ తొలి మహిళా ప్రధామంత్రిగా దేశానికి సేవలు అందించిన ఇందిరాగాంధీని కొనియాడుతూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ బాలికల ఉన్నతా పాఠశాల విద్యార్థినిలు, పాఠకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించండి

**చాగలమ ర్రి, నవంబరు 19, ప్రభాతవార్త:**



గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రతిఒక్కరు కృషిచేయాలని మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పచ్చదనం పరిశుభ్రతపై సర్పంచ్‌లకు, ఉప సర ్పంచులకు, పంచాయితీ కార్యదర్శులకు, ఎల్ఎస్‌డిసి థీమ్-5పై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా తుయన మాట్లాడుతూ పర్యావరణ సుస్థిరత, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ చెట్ల పెంపం జీవ వైవిధ్యాని న్ ప్రోత్సహించడమే సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ థీమ్5 లక్ష్యం అన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ ఈవో తారకేశ్వరీ, పంచాయితీ కార్యదర్శి సుజాతలు గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు చేపట్టాల్సిన పద్దతులపై శిక్షణ ఇచ్చారు. వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కార ్యదర్శులు, కార్యాలయ సిబ్బంది బాబు, బషీర్, రూప, హరిత పాల్గొన్నారు.

## అలారుదిన్నె నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**దేవనకొండ, నవంబరు19, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామ సమీపంలోని హైవే రోడ్డులో ఉన్న హంద్రీనీవా నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రభుత్వం నిర్మించాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ కర్నూలు నుంచి బళ్లారికి వెళ్లే ఈ మార్గంలో బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. దాదాపు 80 సంవత్సరాల క్రితం కట్టిన బ్రిడ్జి నిర్మాణం దెబ్బతిని, గుంతలమయంగా ఏర్పడిందన్నారు. పాతబడ్డ బ్రిడ్జి ఎప్పుడు కూలుతుందోనని వాహనదారులు భయపడుతున్నారని, అంతేగాక రాకపోకలకు ఒక వాహనం వెళితే గానీ మరో వాహనం ప్రవేశించడానికి దారి లేకుండా ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అలారుదిన్నె హంద్రీ బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలు



**పగిడ్యాల, నవంబరు 19, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ పల్లెసీమలే దేశానికి పట్టుకొమ్మలనీ అన్నారనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ అన్నారు. బుధవారం సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపాటాలకు జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిడిఓ, సుమిత్రమ్మ సర్పంచ్‌లు పెరుమాళ్ళ శేషన్న, యర్రం ప్రభాకరెడ్డి పూలమాలువేశారు. ఎంపిడిఓ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమము ప్రారంభము కావడం జరుగుతుందనీ అందులో భాగంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల, ప్రజల సమన్వయంతో పనిచేస్తే మహాతా ్మగాంధీ కలలు గన్న గ్రామస్వరాజ్యం సాకారం అవుతుందన్నారు. పగిడ్యాల మండల పరిధిలో 8గ్రామ పంచాయతీలు ఉన్నాయనీ, అందులో 4షెడ్డుల నిర్మాణం పూర్తికావడం జరిగిందనీ, ఇంకా 4షెడ్లను నిర్మాణంచేపట్టవలసి వుందన్నారు. పారిశుద్ధంలేకుండా పరిశుభ్రమైన స్వచ్ఛమైన గ్రామపంచాయతీ లుగా తీర్చిదిద్దడానికి కీలకభూమిక ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదరు ్శల బాధ్యత ఎంతైనావుందనీ ఎంపిడిఓ సుమిత్రమ్మ అన్నారు. పగిడ్యాల, నెహ్రూనగర్, ప్రాతకోట, సంకిరేణిపల్లె, లక్ష్మాపురం సర్పంచ్‌లు పెరుమాళ్ళ శేషన్న, కూరాకుల రాజేశ్వరి, పిట్టల శేషమ్మ, యర్రం ప్రభాకరెడ్డి, సిరిగిరి సుజాత, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, అనిల్‌కుమార్, సత్యమ్మ పాల్గొన్నారు.

## కర్నూలు జి.జి.హెచ్. డిప్యూటీ సూపరింటెండెంట్లు ఆర్ఎంవో తో సమీక్ష ..



**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 19, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డిప్యూటీ సూపరింటెండెంట్లు మరియు ఆర్ఎంఓ తో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు. పరిపాలన వేగవంతం, విభాగాల మధ్య సమన్వయం, రోగ సేవల నాణ్యత పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అన్ని విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నర్సింగ్ సేవలను మెరుగుపరచాలని పేర్కొన్నారు. హాస్పిటల్ పార్కింగ్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగులు సాలమ్మ సత్రం రూములు వినియోగించుకునేలా ప్రచారం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. సమీక్ష సమావేశంలో డా. నాగేశ్వరరావు, డా. లక్ష్మీబాయి, సి సిఎస్ఆర్ఎంఓ పద్మజ, ఆర్ఎంఓ డా. వెంకటరమణ, డా. శివబాల పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబరు 19, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆదర్శపాఠశాల విద్యార్థి ఎంపిక



**రుద్రవరం, నవంబరు 19, ప్రభాతవార్త:** రుద్రవరం ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర్‌రావు అన్నారు. ఈసందర ్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ నంద్యాలలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి బెస్‌బాల్ పోటీల్లో ఆదర్శపాఠశాల విద్యార్థి తాజ్‌బాబా సత్తాచాటారు. విద్యార్థి ప్రదర్శించిన ప్రతిభ అధారంగా రాష్ట్రస్థాయి అండర్-17 బెస్‌బాల్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మా విదా ్యర్థి తాజ్‌బాబా ఉత్తమ ప్రతిభ కనబరిచి మా పాఠశాలకు మంచిపేరు ప్రఖ్యాతులు తేవాలని కోరుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ రజని, ఉపాధ్యాయులు నజియా, బషీర్, ఉపాధ్యాయ సిబ్బందిని విద్యార్థిని అభినందించారు.

## థీమ్ 5 అంశంపై శిక్షణ



**రుద్రవరం, నవంబరు 19, ప్రభాతవార్త:** థీమ్5 అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడివో భాగ్యలక్ష్మీ తెలిపారు. బుధవారం మండల పరిషత్ సమావేశ కార్యాలయం నందు ఎంపీడివో భాగ్యలక్ష్మీ ఆధ్వర ్యంలో మండలంలోని అయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ సెక్రెటరీలు మాస్టర్ అఫ్ ట్రైనర్స్‌తో పరిశుభ్రత, పచ్చదనంపై వారు మాట్లాడుతూ అవగాహన కలి ్పంచామన్నారు. ఈఅవగాహన కార్యక్రమంలో అయా గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయితీ సెక్రెటరీలు అంతంత మాత్రంగా హాజరవడంతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం తూతుమంత్రంగా సాగింది. మాస్టర్ అఫ్ ట్రైనర్స్ షాహినూర్, పాములేటి అరకొరగా అయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పైరయ్య స్వామి..రాతిశిల ముఖద్వారానికి భూమి పూజ..!



**పెద్దకడబూరు నవంబర్ 19 ప్రభాతవార్త :** మండల పరిధిలో బసలదొడ్డి గ్రామంలో వెలిసిన శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవాలయ రాతి శిల ముఖద్వారం పనులకు ఆదోని మాధవరం రోడ్డు దగ్గర ఆలయ పూజారి రామకృష్ణ స్వామి విశ్వహిందూ పరిషత్ నాయకులు రామాంజనేయులు గణేకల్ సీతాపతి మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పెద్దలు దాతల సహకారంతో శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే రాతి ముఖద్వారానికి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖద్వారం నిర్మాణ పనులకు విరాళాలు ఇచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరాములు హనుమయ్య బుడ్డా కృష్ణ పాల్గొన్నారు.

## ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర-1 కి పిఎంశ్రీ సౌకర్యాలు

**ఆలూరు,నవంబరు 19,ప్రభాతార్త:**

పట్టణంలోని అరికేర రోడ్డులో ఉన్న ప్రభుత్వ బాలుర పాఠశాల-1లో విద్యార్థులకు పిఎంశ్రీ సెకండ్‌ఫేస్ కింద ప్రభుత్వ సౌకర్యాలు కల్పించింది. పాఠశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్ మెటీరియల్ మరియు విద్యార్థులకు, హెచ్ఎం మరియు ఉపాధ్యాయులకు నాన్ టీచింగ్ వారికి గుర్తింపు ఐడి కార్డ్ల సౌకర్యాలను కూడా కల్పించింది. ఈ సంధర్బంగా పాఠశాల హెచ్ఎం సుధారాణి మీడియాతో మాట్లాడుతు పిఎంశ్రీ సౌకర్యాలు మన పాఠశాలకు సెకండ్‌ఫేస్ కింద అంధించడం సంతోషకరమన్నారు. అలాగే త్వరలో విద్యార్థులను ఎక్స్‌పోజర్ విజిట్‌కు తీసుకెళ్ళడానికి కూడా ప్రభుత్వం నిధు మంజూరు చేసిందని తెలిపారు. డిసెంబర్ 5న జరిగే మెగా(పిటిఎం)ను జయప్రదం చేయాలని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.

## క్లీన్ అండ్ గ్రీన్ పై సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు

**గోనెగండ్ల, నవంబరు, 19, ప్రభాతవార్త**

గ్రామాలలో వీదులు,ఇండ్లు,పరిసరాలు శుభ్రంగా ఉండేటట్లు చూడటం గ్రామ ప్రథమ పౌరుడిగా సర్పంచ్‌ల బాధ్యత అని ఎంపీడీవో మణిమంజరి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశ భవనం నందు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్,ఉపసర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులకు క్లీన్‌అండ్ గ్రీన్ పై ఒక్కరోజు శిక్షణా తరగతరులు నిర్వహించారు.ఈ స ందర్భంగా ఎంపీడీవో మణి మంజరి,ప్రత్యేక శిక్షణా పొందిన అధికారులు నూర్‌భాషా,శ్రీధర్‌లు గ్రామాల సర్పంచ్‌లకు గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎలా చేసుకోవాలో తెలిపారు.ప్రతి రోజు గ్రామాలలో ప్రతి ఇంటికి తడిచెత్త పొడిచెత్త బండ్లు వెళ్లి చెత్తను సేకరించాలని అలాగే పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు,ప ంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# రైతులకు శాపంగా మారిన పాలకపక్షాలు..!



**ఆదోని, నవంబర్ 19, ప్రభాతవార్త:** దేశంలో వ్యవసాయ రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలతో రైతాంగానికి శాపంగా మారిందని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ఘాటుగా విమర్శించారు. రాష్ట్రస్థాయి పత్తి రైతుల సమ్మేళనం సభ అనంతరం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన రైతు సంగం ముఖ్య నాయకులతో రెండు రోజులపాటు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి రావుల వెంకయ్య మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు నెలల చట్టాలను తేవడం జరిగిందన్నారు. దేశంలో వ్యవసాయ రంగానికి అవసరమైనటువంటి పరికరాల పైన రాయితీలపై ఆంక్షలు విధించడం జరుగుతుందన్నారు. దేశంలో ప్రతిరోజు 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, ప్రతిరోజు దాదాపు 2000 మంది రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలిపెట్టి పట్టణాలకు నగరాలకు వలసలు వెళుతున్నారన్నారు. స్వామినాథన్ సిఫారసును అమలు చేయాల్సిన ప్రభుత్వాలు వ్యవసాయ రంగంపై కుట్రలు పన్నుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్నాయని విమర్శించారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న జిల్లా కేంద్రాలు కలెక్టర్ కార్యాలయంలో ఆందోళన చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. జనవరి 15 నుంచి 20 వరకు రైతులు జరుపుకునే సంక్రాంతి పండుగలో భాగంగా సంక్రాంతి సంబరాలు రైతులను ప్రోత్సహించే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 1న జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. రైతు సంఘం గా కోరేది ఒక్కటే ఒకటి రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు న్యాయపోరాటం వైపు అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్నాథం, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, ఆయా జిల్లాల నాయకులు,రాష్ట్ర సిపిఐ రైతు సంఘాల నాయకులతో పాటు,సిపిఐ పట్టణ మండల కార్యదర్శిలు టీ.వీరేష్, కలుబావిరాజు, బసాపురం గోపాల్, గంగన్న, యల్లప్ప,విజయ్ స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంథాలయం వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**పగిద్యాల, నవంబరు 19, ప్రభాతవార్త :** గ్రంథాలయం వచ్చి విద్యార్థినీ, విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం 58వజాతీయ గ్రంథాలయ దినోత్సవం ముగింపు కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న పాల్గొన్నారు. జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయం వచ్చిపుస్తకపఠనం చేసి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలనీ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో వ్యాసరచన, పోటీలు నిర్వహించారు. జూనియర్ విభాగంలో వ్యసరచన (బాలలదినోత్సవం అశంపై) పోటీలో మొదటి స్థానంలో సిహెచ్ వినిషిత, 2వస్థానంలో జి.బ్లెస్సి, 3వ స్థానంలో కె.మొనస్సీ, 4వ స్థానంలో కె.రాణి, అదేవిధంగా వకృత్వపు పోటీలో 1వ స్థానంలో కె.రాణి, 2వ స్థానంలో సిహెచ్ వినిషిత, 3వస్థానంలో కె.ప్రనవతి 4వ స్థానంలో జి.ఎస్తేర్‌రాణి, సీనియర్ విభాగంలో వ్యసచన (క్రమశిక్షణ అంశంపై ) పోటీలో 1వ స్థానంలో సి.హెచ్. విజయదీపిక, 2వ స్థానంలో పి.చందన, 3వ స్థానంలో ఎస్.పల్లవి, 4వ స్థానంలో జి.శమిలి, వకృత్వపు పోటీలో 1వ స్థానంలో ఎస్.అనిత, 2వస్థానంలో ఆర్.ప్రశాంతి, 3వస్థానంలో ఎం.కీర్తన, 4వస్థానంలో జి.అమృత నిలిచారు. వీరికి గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న చేతులమీదుగా బహుమతులను అంద జేయించారు. గురుకుల బాలికల పాఠశాల గ్రంథాలయ అధికారిణి శిరీష, మల్లేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

**పగిద్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్యకు సన్మానం చేసిన గ్రంథాలయ అధికారిణి :** 58వ జాతీయ గ్రంథాలయ దినోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా మహిళా దినోత్సవం పుర స్కరించుకుని గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ జెడ్పీటిసి పుల్యాల దివ్యను దుశ్శాలుకప్పి ఘనంగా సన్మానం చేసి. మోమెంటోను అందజేశారు. గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## పరిసరాను పరిశుభ్రంగా ఉంచండి



**కోవెలకుంట్ల, నవంబరు 19, ప్రభాతవార్త :** మీగ్రామ పంచాయితీలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని యంపిడిఓ వరప్రసాదు కోరారు. బుదవారము మండల పరిషత్ కార్యాలయంలోసర్పంచులు ఉపసర్పంచులతో గ్రామాల్లోకి వీదులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహణ కార్యక్రము నిర్వహించారు.స్థానిక సుస్థిర అబివృద్ధి లక్ష్యసాదనలో బాగంగా గ్రామాలోను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## కేజీబీవీలు భవిష్యత్తులకు పునాదులు



**చిప్పగిరి, నవంబర్ 19, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుండి కేజీబీవీ పాఠశాలలో చదువుకోవడం భవిష్యత్తులకు పునాది అని కర్నూలు జిసిడిఓ స్నేహ లత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరి లో ఎంఈఓ సావిత్రి ఆదేశాల మేరకు కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో ప్రాజెక్టు డిగ్నిటీ కార్యక్రమం నిర్వహించారు.కర్నూలు జిల్లాలో, కేజీబీవీ చిప్పగిరి పాఠశాలలో బాలికలకు మెనస్ట్రుల్ హైజీన్ పై అవగాహన పెంపొందించేందుకు లర్నింగ్ కర్వ్ మరియు అక్సిస్ ఎనర్జీ సంస్థలు సంయుక్తంగా ప్రాజెక్ట్ డిగ్నిటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా పది నెలల పాటు సరిపడా సానిటరీ ప్యాడ్స్‌ను అందించడంతో పాటు పాఠశాలల్లో ఇన్సినరేటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు జి.సి.డి.వో.స్నేహలత, యాక్సిస్ ఎనర్జీ నుండి, వీణ, అరవింద, శ్రీమతి అమరిన్ బేగం, లర్నింగ్ కర్వే నుండి స్వప్న, ప్రణీత, తులసి మరియు కేజీబీవీ ప్రత్యేక అధికారి టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న అధికారులు మెనస్ట్రుల్ హైజీన్ యొక్క ప్రాధాన్యాన్ని వివరిస్తూ, బాలికల ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని అభినందించారు. ప్రాజెక్ట్ డిగ్నిటీ ద్వారా మరిన్ని పాఠశాలలకు చేరుకుని బాలికలను శక్తివంతం చేయటం లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. అలాగే కేజీబీవీ సిబ్బంది ఉపాధ్యాయురాలా పనితీరుపై జి సి డి ఓ స్నేహలత తో పాటు స్పాన్సర్స్ మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**హొళగుంద, నవంబరు19, ప్రభాతవార్త;** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీనాయకులు పంపాపతి, మోహిన్, తహీర్, హుసేన్‌పీరా, సల్మాన్, హనుమంతు పేర్కొన్నారు. మండలకేంద్రమైన హొళగుందలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ 2వ విడత కార్యక్రమం ఏఓ ఆనంద్ లోకాదళ్ ఆధ్వర్యంలో జరిగింది. మండల కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మండలానికి సంబంధించి మొత్తం 8,280 మంది రైతులకు గానూ రూ.5.54 కోట్లు నిధులు జమ చేయడం జరిగిందన్నారు. పీఎం కిషాన్ ద్వారా రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు జమ అవుతాయన్నారు. రైతులు ఈ మొత్తాన్ని పంటల పెట్టుబడికి ఉపయోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. అనంతరం ఏఓ ఆనంద్ లోకాదళ్ మాట్లాడుతూ రైతులు ఏక పంట స్థానంలో మిశ్రమ పంట లేదా అంతర్ పంట సాగు చేయాలన్నారు. దీని వల్ల ఒక పంటలో నష్టం వస్తే మరొక పంట ద్వారా లబ్ధి పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి నిదర్శనం ఝాన్సీలక్ష్మీబాయి, ఇందిరాగాంధీ



**కర్నూలు విద్య, నవంబరు 19, ప్రభాతవార్తః** మహిళాశక్తికి నిదర్శనం ఝాన్సీలక్ష్మీబాయి, ఇందిరాగాంధీలు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి అనా న్నరు. బుధవారం ప్రిన్సిపాల్ అధ్యక్షతన మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ, స్వాతంత్ర్య సమరయోధురాలు ఝాన్సీలక్ష్మీబాయి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి మాట్లాడుతూ 1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మొదటి మహిళా ఝాన్సీలక్ష్మీబాయి అని భారత తొలి మహిళా ప్రధానమంత్రిగా సేవలందించిన ఇందిరాగాంధీ నేటి మహిళలకు స్ఫూర్తి అన్నారు. చరిత్రశాఖ అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ ఇందిరాగాంధీ పరిపాలన సంస్కరణలు అందించి గరీబి హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషిచేయడమే కాకుండా దేశంలో 14 బ్యాంకులను జాతీయం చేసి ప్రజలకు చేరువగా పరిపాలన అందించి చరిత్ర పుటల్లో నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు నాగేశ్వర్‌రావు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.ఫక్రున్నిసాబేగం, అధ్యాపకులు డా. మాదన్న, డా.రోశన్న, ఆదినారాయణరెడ్డి, డా.జాఫరున్నిసా, డా.వింధ్యవాసినీ, దేవి, నాగరత్న, హేమలత, డా.సోమశేఖర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ విరివిగా రుణాలు అందించాలి

**మంత్రాలయం, నవంబరు19, ప్రభాతవార్త;**



బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి మాట్లాడుతూ పొదుపు మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం వీరికి వివిధ రకాల రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో శ్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ తదితర రుణాలు తీసుకుని బకాయిలు ఉన్నవారు సకాలంలో రుణాలు చెల్లించి బా రయకులు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ నరసమ్మ, డీపీఎం నవీన్, ఏపీఎం నగరూరు రాజశేఖర్, ప్రభావతి, సీసీలురామాంజనేయులు, ఖాజా, రామలింగ, గ్రామాఖ్య సంఘం నాయకులు, వీఓఏలు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ బాల సాయిబాబా ఆశ్రమంలో నిత్యాన్నదానం ప్రారంభం



**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 19, ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ బాలసాయిబాబా ఆశ్రమం కర్నూలు నందు స్వామి వారి భక్తదులకు మరియు అన్నార్తులకు ప్రతిరోజూ భగవాన్ శ్రీబాలసాయిబాబా ఆశీస్సులతో బుధవారం నుండి నిత్యాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టామని ట్రస్ట్ చైర్మన్ ఎస్ వినోద్ కుమార్ ఆలయం నందు ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో తెలియచేశారు.వారు మాట్లాడుతూ ప్రతి రోజూ అన్నార్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం తో పాటు హెచ్.ఐ.వి బాధితులకు 2000 వేల విలువ గల సరుకులు మరియు పౌష్టికాహార కిట్టూ అందచేస్తున్నామని తెలియచేశారు. వారికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు జెడ్ పి హై స్కూల్ గణిత ఉపాధ్యాయుడు ఈశ్వరయ్య పాల్గొన్నారు. సంబంధించి వారు మాట్లాడుతూ భగవాన్ శ్రీ బాలసాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యం లో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించడం చాలా శుభ పరిణామం అన్నారు. ఈ అన్న దాన కార్యక్రమం ప్రతి రోజు ఉదయం 12 గంటల నుండి ప్రారంభమవుతుందని భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని బాలసాయిబాబా కృపకు పాత్రలు కావాలని కోరారు. సుమన్ శశికిరణ్ నరహరి మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## డోన్ లో ఘనంగా ఇందిర జయంతి వేడుకలు



**డోన్, నవంబర్ 19: ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ సేవలను స్మరించుకుంటూ పార్టీ నాయకులు పుష్పాంజలులు అర్పించారు. డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త (ఇంచార్జి) డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు యు.జనార్దన్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ బడుగు-బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని, దేశ రాజకీయాల్లో ఆమె చూపిన నాయకత్వం అపూర్వమని పేర్కొన్నారు.బ్యాంకుల జాతీయీకరణ, 20 సూత్రాల పథకం, భారీ పరిశ్రమల అభివృద్ధి వంటి కార్యక్రమాలు దేశ అభ్యున్నతికి పునాది వేసాయని నాయకులు తెలిపారు. లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది పి. జీవన్ బాబు, డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్, డోన్ పట్టణ అధ్యక్షులు వై. శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షులు పి. హనుమాన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు 1200ల దుప్పట్లు పంపిణి

**: ప్రతి వసతి సంక్షేమంలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పిస్తాం**



**ఆత్మకూరు, నవంబర్19,ప్రభాతవార్త:** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుందని ఆత్మకూరు తాలుక సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి బట్టు అంకన్న ఆధ్వర్యంలో 1200ల మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణి చేయడం జరిగిందని బుధవారం పట్టణంలోని సాంఘిక సహాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి వసతి సంక్షేమ గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన మెను ప్రకారంగా బోజనం వసతులు కల్పించే విదంగా చొరవ తీసుకున్నామని వివరించారు. సీతకాలం దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ముందస్తుగానే దుప్పట్ల పంపిణి చేపట్టడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో క్రమ శిక్షణ, పట్టుదలతో చదువుకున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వ ఉన్నత అధికారులు ప్రోత్సాహం అందించే విదంగా ముందుంటామని వివరించారు. ఆత్మకూరు సాంఘిక శాఖ పరిధిలో ప్రతి వసతి గృహాలలో విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లపై పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేస్తూనే ఉంటామని తెలియజేశారు. ప్రభుత్వం అందించే విద్యాబోధన నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ అధికారుల ఆశయమని మీడియా ముందు తెలియజేశారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ..!



**పెద్దకడబూరు, నవంబర్ 19, ప్రభుత్వవార్త :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పెద్దకడబూరు మండలానికి 9,662 మంది రైతులకు గాను ఆరు కోట్ల 54 లక్షలు నిధులు మంజూరు అవడం పట్ల రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో సచివాలయం 2 నందు సీఎం చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ డబ్బులను విడుదల చేసే లైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నాడని ప్రతి ఏడాది రైతులకు పెట్టుబడి సహాయం అందించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు ఈరోజు ప్రతి రైతు ఖాతాల్లో 7000 లు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. సింగల్ విండో చైర్మన్ మీసేవ ఆంజనేయులు టౌన్ అధ్యక్షులు మల్లికార్జున బొగ్గుల నరసన్న అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీతో పశువుల దాన పంపిణి



**రుద్రవరం, నవంబరు 19, ప్రభాతవార్తః** 50 శాతం సబ్సిడితో పాడి రైతులకు దాన పంపిణి చేసినట్లు రుద్రవరం ప్రాంతీయ పశువైద్యశాల ఇంచార్జీ అసిస్టెంట్ డైరెక్టర్ పి మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని చిత్రేనిపల్లి గ్రామంలో 40 బస్తాల పశువుల దానాను పాడి రైతులకు 50 శాతం సబ్సిడీతో అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆలమూరు పశువైద్యాధికారి నాగప్రసన్న, ఎహెచ్ఎ శ్రీవాణి, గోపాలమిత్ర ఉశేన్, గ్రామ నాయకులు ప్రతాప్, సుబ్బరావు, పాడిరైతులు ఉన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**పాములపాడు, నవంబరు 19, ప్రభాతవార్తః** పాములపాడు శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి సివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తొలి మమిళా ప్రధానిగా దేశానికి సేవలు అందించారని కొనియాడారు. నేడు మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. పాఠకులు వీరన్న, రమేష్, నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



**కౌతాళం, నవంబరు19, ప్రభాతవార్త;** వడ్డే కోటేశ్వరి(23) అనే యువతి బుధవారం తెల్లవారుజాము నుంచి కనిపించడం లేదని తండ్రి వడ్డే మద్దిలేటి కౌతాళం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరిది తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ జిల్లా ఐజా మండలం పులికల్ గ్రామమని తెలిపారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు 9121101043, 9121101145 నంబర్‌లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**వెల్దుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారిణి తోటమ్మ అధ్యక్షతన నిర్వహించారు.58వ గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిసి బాలికల వసతిగృహ సంక్షేమ అధికారిణి గిరిజాదేవికి వారు శాలువ, పూలమాలలతో సన్మానించారు.ఆమె వసతిగృహంలో విద్యార్థినీలకు మౌలికవసతులు కల్పించేందుకు అహర్నిశలు కష్టపడుతుందన్నారు. ఇందిరాగాంధీ దేశ ప్రజలకు అందించిన పాలనను గుర్తుచేసుకున్నారు. సాయిప్రసాద్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలు ఈనెల20న ముగియనున్నాయన్నారు. ఇటీవల పోటీపరీక్షలు వ్రాసిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు, బీబమ్మ, మేరి పాల్గొన్నారు.

## డాక్టర్ అవతారం ఎత్తిన ఆశా వర్కర్





**సంజామల, నవంబరు 19, ప్రభాతవార్తః** 104 వాహనం వచ్చినప్పుడు డాక్టర్ అందుబాటులో ఉండరు. వచ్చిన పెషెంట్లకు ఆశా వర్కర్ మల్లేశ్వరీ చూడడం ఏదైనా జరగరానిది జరిగితే ఏవరు బాధ్యులు అని గ్రామస్థులు డాక్టర్ శివశంకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంజామల మండలం బొందలదిన్నె, నట్ల కొత్తూరు గ్రామాల్లోవైద్యసేవలు అందించడానికి 104 వాహనం ఉదయం బొందలదిన్నె, మధ్యాహ్నం నట్ల కొత్తూరు గ్రామానికి వచ్చేసరికి డాక్టర్ శివశంకర్ విధులకు ధుమ్మా కొట్టి వెళ్లిపోయారు. వచ్చిన పెషెంట్లకు బీపీ, షుగర్ చెక్‌చేసి మందులు పంపిణి చేస్తున్న ఆశా వర్కర్ మల్లేశ్వరీ, డేటా ఎంట్రీ చేసుకుంటున్న నారాయణరెడ్డిలు. డాక్టర్ ఎక్కడికి పోయా రని విలేఖరులు అడగ్గా మధ్యాహ్నం డాక్టర్ ఇంటికి వెళ్లిపోయినట్లు ఆశా వర్కర్ మరియు గ్రామస్థులు సమాధానం ఇచ్చారు. వేలకు వేల రూపాయలు ప్రభుత్వ సొమ్ము తో జీతాలు తీసుకుంటూ విధులకు ధుమ్మా కొట్టి బనగానపల్లెలో సొంత క్లినిక్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్టర్ శివశంకర్‌పై ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి. అయితే డాక్టర్ తనపై అధికారుల అనుమతిలో వెళ్లారా లేక నన్నేవరు చేసుకుంటారులే అని వెళ్లిపోయాడా, లేక జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా? అన్న ప్రశ్న నెలకొంది. సంజామల మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ఉదయం 11 గంటలకు వస్తారు మధ్యాహ్నానికి వెళ్లిపోతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పర్యాటక ప్రాంతంగా గాజులదిన్నె ప్రాజెక్టు



**గోనెగండ్ల, నవంబరు 19, ప్రభాతవార్త :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పర్యటక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించింది.అందులో బాగంగా గాజులదిన్నె ప్రాజెక్టు పర్యటక రంగంగా అభివృద్ధి చేసేందుకు గాను బుధవారం ఏపీ టూరిజం శాఖ ఏఈ రాజేష్‌కుమార్,సర్వేయర్లు సాజిత్,సుధారాణి ప్రాజెక్టు ప్రాంతంలో ఉండే భూమిని సర్వే చేశారు.గత ఏడాది 100రోజుల ప్లానింగ్ కింద రూ.3కోట్లు నిధులను విడుదల చేయాలని అధికారులు ప్రపోజల్ తయారు చేశారు. నిధులు విడుదల అయితే నిధులతో పర్యాటకుల కోసం ఒక రెస్టారెంట్,ప్రాజెక్టులోని నీటిలోని విహరించేందుకు బోట్‌లు, టాయిలెట్‌లు, పిల్లలు ఆడుకునేందుకు కావలసిన సామాగ్రి, వికలాంగులకు, పర్యటకులకు ప్రత్యేక బాత్‌రూములు ఏర్పాటుకు సర్వేలు చేసినట్లు వారు తెలిపారు. ఇక పర్యటదినాలలో ప్రాజెక్టు పర్యాటకుల తో కిటకిట లాడుతుంది. కర్నూలు, బెళగల్, గుడూరు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, ప్రాంతాల నుంచి పర్యటకులు వచ్చి సాయంత్రం వరకు గడిపి తెలుతుంటారు. అయితే ఇక్కడ ప్రాంతంను ప్రభుత్వం పర్యటక రంగంగా గుర్తించి లేదు. వచ్చే పర్యటకుల కోసం ప్రత్యేక సౌకర్యాలు అంటు చేయలేదని విమర్శలు ఉన్నాయి. టీడీపీ ప్రభుత్వంలో జీడీపీ పర్యాటక రంగంగా వెలుగొందుతుందని పర్యటకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు పరిసరాలలో కొబ్బరి, నీలగిరి, టేకు చెట్లతో తోటలు కనువిందు చేసేవి పర్యాటకుల సౌకర్యం కోసం అతిథి గృహం కూడా ఏర్పాటు చేశారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పర్యాటక రంగం కోసం సర్వేలు జరపడం పర్యాటక ప్రియులు అనందం వ్యక్తం చేస్తున్నారు.

## పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిద్దాం



**హాలహర్వి, నవంబరు19, ప్రభాతవార్త;** పరిశుభ్రతను పాటించి ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు చేయూతనిస్తూ ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పరిశుభ్రత, పచ్చదనంపై సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజా జీవనానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. క్రమం తప్పకుండా చెత్త సేకరణ, పారిశుధ్య పనులు, మొక్కల పెంపకం వంటి పనులు చేపట్టి గ్రామాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓం ప్రకాష్, వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



**మంత్రాలయం, నవంబరు 19, ప్రభాతవార్త;** మండలంలోని వగరూరు గ్రామానికి చెందిన చిక్కెం దావీదు అనే వ్యక్తి పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని వైసీపీ నాయకులను ఆదేశించారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ లింగారెడ్డి బాధితా కుటుంబ సభ్యులకు రూ.5 వేలు సాయం అందజేశారు. అంతకముందు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్లప్పుడూ అండగా ఉంటారని సర్పంచ్ హామీ ఇచ్చారు. వైసీపీ నాయకులు డీలర్ నాగిరెడ్డి, వీర నాగుడు, నాగరాజు, నాగన్న, చిన్న వీరనాగుడు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రైతులకు ఓ వరం



**ఆలూరు, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతాంగానికి అన్నదాత సుఖీభవ ఓ వరం లాంటిదని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి తెలిపారు. బుధవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ చెంగలరాయుడు ఆధవ్యంలో పిఎం కిసాన్..అన్నదాత సుఖీభవ నిదుదల విడుదల కార్యక్రమం నిర్వహించారు. వైకుంఠం జ్యోతి ముఖ్య అతిథిగా మాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నియోజకవర్గంలోని 63317 మంది రైతులకు రెండవ విడతలో భాగంగా ఒక్కొక్క రైతుకు రూ.7 వేలు చొప్పున రూ.4208 కోట్లు రైతుల ఖాతాలలో జమచేసిందని ఆమె తెలిపారు. సూపర్ సిక్స పథకాలను వేగంగా అమలు చేస్తోందని, పెన్స్‌న్‌ను రూ.4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది , రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంపై సమావేశం



**ఆదోనిలీగల్, నవంబరు19, ప్రభాతవార్త;** డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించడంపై బుధవారం కర్నూలు, నంద్యాల జిల్లాలోని దివ్యాంగుల నాయకులతో కలిసి దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ రాయిస్ ఫాతిమాని కలిశారు. దివ్యాంగుల సంఘాల నాయకులు అసిస్టెంట్ డైరెక్టర్ సలహాలు, సూచనలు కార్యక్రమంపై గురించి చర్చించారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై దివ్యాంగుల సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. విభిన్న ప్రతిభావంతుల దివా రయగుల సాధికారత (ఫోరం) డీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు బీసీ నాగరాజు,కమతం వెంకటేష్,యువసేన అసోసియేషన్ అధ్యక్షులు రామాంజ నేయులు, డీజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు డీపీ మస్తానవ్లి, అంధుల ఉద్యోగుల సంఘంనాయకులు నిల్,మహేశ్వర్‌రెడ్డి, కర్నూలు జిల్లా శారీరకదివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మహేశ్వరరెడ్డి,వివిధ మండలాల దివ్యాంగుల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే



**తుగ్గలి,నవంబరు 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామములో కొలువైన శ్రీశ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామిని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. విద్యా కమిటీ చైర్మన్ ఇద్దె రవికుమార్ యదవ్ సంఘాల బాలన్న, బీసీసెల్ ండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,హోటల్ మీసాల శేఖర్, జయరాముడు తదితరులు ఎమ్మేఏ్య కేఈ శ్యామ్‌కుమార్ కు భాణా సంచాకాల్చి మేలాతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రతి ఒక్కరు భక్తి భావాలు కిగి ఉండాలని, అలాగే తమకు ఇష్టమైన దేవతలకు పూజు చేసినచో మనసు ప్రశాంతతో ఉండడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకటరాముడు, గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి, రాతన మనోహర్‌చౌదరి, వెంకటపతి, తిరుపాల్‌నాయుడు, కొట్టాల వెంటకరాముడు, రోలపాడు తండా శ్రీనువాసులు నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పద్మనాభతీర్థుల మధ్యారాధన వేడుకలు



**మంత్రాలయం, నవంబరు19, ప్రభాతవార్త;** శ్రీ నవబృందావన గడ్డలో వెలిసిన శ్రీ పద్మనాభతీర్థుల మధ్యారాధన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా పద్మనాభతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలరాముల పూజ, మంగళహారతి తదితర పూజలు చేపట్టారు.

# మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి

**: పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు తప్పనిసరి**



**కర్నూలు, నవంబర్ 19, ప్రభాతవార్త :** జిల్లాలో గంజాయి మరియు మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో మత్తు పదార్థాల వినియోగం నివారణపై సంపూర్ణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల వద్ద అవగాహన హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అన్ని సచివాలయాల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌తో కూడిన సమాచార పోస్టర్లు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కొన్నిచోట్ల పంటపొలాల్లో సాధువుల ద్వారా విత్తనాలు అందించి గంజాయి సాగు జరుగుతున్నట్లు సమాచారం అందుతోందని, అలాంటి కార్యకలాపాలు గుర్తించిన వెంటనే వ్యవసాయ, రెవెన్యూ శాఖలు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు హైదరాబాదు నుండి డ్రగ్ అడిక్షన్ కిట్స్ తెప్పించాలని డిఎంహెచ్వోకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని పాఠశాలల్లో ఈగిల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని డిఇఒను ఆదేశించారు. కర్నూలు నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో కూడా మత్తు పదార్థాల ప్రమాదాలపై అవగాహన కలిగించే హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఈగల్ ఎస్పై సుజన్ కుమార్, డిఎంహెచ్ డా. భాస్కర్, జిల్లా సామాజిక సంక్షేమ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. రద్దు చేయాలి

**: వైసిపి జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి**

**చిప్పగిరి , నవంబర్,19, ప్రభాతవార్త :**



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలని కోరుతూ కర్నూల్ నగరంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటు వద్దు ప్రభుత్వమే నడిపి దిశగా కోటి సంతకాల సేకరణ భాగంగా జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయత్ రాజ్ వింగ్ జిల్లా అధ్యక్షులు అస్లాం భాష నేతృత్వంలో ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ వింగ్ ఉపాధ్యక్షులు బిల్లోన ఓబులేసు చిప్పగిరి మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ దేగలపాడు జూటూరు మారయ్య, హో లగుంద మండలం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శేషప్ప , చిప్పగిరి మాజీ ఎంపీటీసీ మల్లికార్జున , హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వింగ్ ఉపాధ్యక్షుడు ఓబులేసు మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయం అన్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసేంత వరకు ప్రజల సహకారంతో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వరోగ నివారిణి.. ఆదోని జిల్లా చేసుకోవడమే.

**: టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ.**



**ఆదోని నవంబర్ 19 ప్రభాతవార్త :** ఆదోని జిల్లా అయితేనే సర్వరోగనిర్వానని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మన్నారు. బుధవారం ఆదోని జిల్లా సాధన కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా చేస్తున్న న్యాయమైన డిమాండ్లను మరల బలంగా వినిపిస్తు. నేడు ఆదోని ప్రాంతంలో కొంతమంది నాయకులు మరియు కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారి పోరాటానికి సంగీతభావంగా కృష్ణమ్మ ప్రత్యక్షంగా వెళ్లి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతంలో వైద్య ఆరోగ్య తాగు సాగు విద్యా రవాణా ప్రభుత్వ సేవలు వంటి అనేక భాగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని సమస్యలు శాశ్వత పరిష్కారం కావాలంటే ప్రత్యేక జిల్లా తప్పనిసరి అని అన్నారు. ఆలూరు ఆదోని ఎమ్మిగనూరు పత్తికొండ మంత్రాలయం ఈ ఐదు నియోజకవర్గాలు భౌగోళికంగా దగ్గరగా ఉండి ఒకే విధమైన అభివృద్ధి అవసరాలు కలిగిన ప్రాంతాల్లోని ఈ ప్రాంతాలను ఆధుని కేంద్రంగా కలిపి కొత్త జిల్లా ప్రకటిస్తే అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మురళి. కపాటి మాజీ సర్పంచ్ మాధవ్. మాజీ కౌన్సిలర్ మారుతి. యూనిట్ ఇంచార్జ్ కల్లుబాయి మల్లికార్జున. బజార్ అయ్యప్ప రంగన్న దేవేంద్ర లక్ష్మీనారాయణ బాబురావు అబ్దుల్ మునిస్వామి గనేకల్ సుంకన్న చిరంజీవి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రి మందులు ముళ్ల కంపలపాలు

**– గ్రామాలలో ఆనారోగ్యంతో బాధపడుతున్న పంపకం ఏదీ**

**గోనెగండ్ల.నవంబరు19, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నెరుడుప్పల గ్రామ శివార్లలో బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వవ హెల్త్ సెంటర్లకు విడుదల చేసిన మందులు ముళ్ళపొదలలో పడివున్నాయి.ఆలాగే కొంత దూరంలో మరిన్ని మందులను కాల్చి వేశారు.ఈ విషయంను గుర్తించిన గ్రామస్థులు ఆరోగ్య సిబ్బందే ఈ పనిచేసి ఉంటారని ఆరోపిస్తున్నారు.గ్రామంలో ప్రజలకు జ్వరాలు వచ్చి మంచం పట్టినప్పటికి వైద్య సిబ్బంది పట్టుంచుకోలేదని ఈఏడాది గ్రామంలో ఇద్దరి పిల్లలకు డెంగూజ్వరం కూడా వచ్చిందని తెలిపారు. ఇప్పటికైన గ్రామాలలో ఉన్న సబ్ సెంటర్‌ల ఆరోగ్య సిబ్బంది ప్రభుత్వం ఉచితంగా అందజేసే మందులను ఆయా గ్రామాల రోగులకు అందజేయాలని ముళ్ల పొందుల పాలు చేయవద్దని కోరుతున్నారు.

**– విచారణ చేసి చర్యలు తీసుకుంటాం :** రంగారవళి ప్రభుత్వ వైద్యురాలు గోనెగండ్ల.

నెరుడుప్పల గ్రామం శివార్లలో ప్రభుత్వం హెల్త్ సెంటర్‌లకు అందజేసిన మందులను పారవేసిన సంఘటన పై వైద్యురాలు రంగా రవళి మాట్లాడుతూ ఈ విషయం నాకు తెలియదు.విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానన్నారు.విజయవాడలో ట్రైనింగ్‌లో ఉన్నాను,విషయం తెలుసుకుంటానన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ అకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**నందికొట్కూరు,నవంబరు 19,ప్రభాతవార్త:**



పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను జిల్లా వైద్యాధికారి డాక్టర్,ఆర్.వెంకటరమణ, అదనపు డిఎంహెచ్ఓ శారదబాయి బుధవారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా వారు వైద్య రికార్డు రిజిష్టర్లను, ప్రజలకు అంధించే మందుల నిల్వాలను, అత్యవసర మందులను, రోజువారీ ఓపీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు డాక్టర్లు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అంధించాలని,అవసరమైన మందులు ఎప్పటికప్పుడు లభ్యంగా ఉండేలా నిల్వాలు పెట్టుకోవాలని, వైద్యశాలను పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని, ఆయన ప్రతి గదిని పరిశీలించారు. సెంటర్ నిర్వహణ మరింత మెరుగుపడాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, పలు అంశాలపై డాక్టర్.దివ్యమణి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బరాజు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ మోటార్ సైకిల్ ఢీ.. ఒకరు మృతి

**మహానంది, నవంబరు 19, ప్రభాతవార్త:**



నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరోకరు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మంగళవారం అర్థరాత్రి చోటుచేసుకుంది. మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన మూగ వెంకటక్రిష్ణ, తిమ్మయ్య అనే యువకులు బంధువులను నంద్యాలలో రైలు ఎక్కించి తిరిగి వస్తుండగా సీతారామాపురం గ్రామం వద్ద పొలంలో నుండి లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో వెంకటక్రిష్ణ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రంగా గాయపడ్డ మరో యువకుడిని చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు.

# పేదింటి మహిళలు ఆర్థికంగా భలోపేతం కావడమే శిల్పా సహకార్ బ్యాంక్ లక్ష్యం

**: చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి**

**నంద్యాల నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి :**



పేదింటి మహిళలు ఆర్థికంగా భలోపేతం కావడమే శిల్పా సహకార్ బ్యాంక్ లక్ష్యం అని బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణం వివేకానంద ఆడిటోరియంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రామాంజనేయులు, గౌరవ ఆహ్వానితులు జిల్లా అధికారులు టి రుక్సానా బేగం శ్రీ జే రాములు, సౌజన్య బి శ్రీనివాసులు భాస్కర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నరసింహారెడ్డి , శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, లక్ష్మీనారాయణ మరియు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ..నేడు 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 15 సంవత్సరాల క్రితం నంద్యాలలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేదింటి మహిళలను ఆర్థికంగా భలోపేతం చేయాలన్న ఉద్దేశంతో శిల్పా మహిళా సహకార బ్యాంక్ ను స్థాపించారని, నేడు దినదినాభివృద్ధి సాధించి 13వేల మంది మహిళా ఖాతాధారులు, 26కోట్ల రుణాలను పొందడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో లక్షమంది ఖాతాదారులతో 200 కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు కృషిచేస్తామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా భలోపేతం అయితే కుటుంబం, సమాజం, రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. మహిళా సాధికారతే శిల్పా కుటుంబం లక్ష్యంగా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారులు వివిధ ప్రయోజనకరమైన అంశాలను తెలియజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార సంఘం అధికారులను ఘనంగా సన్మానించారు.

# శ్రీశైలం ధర్మకర్తల మండలి సమీక్ష సమావేశం





**శ్రీశైలంప్రాజెక్టు,నవంబరు19,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం నూతన ధర్మకర్తల మండలి రెండవ సమీక్ష సమావేశం బుదువారంనాడు కమాండ్ కంట్రోల్ రూము వద్దగల సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు ఆలయ కార్యనిర్వహణాదికారి ఎం.శ్రీనివాస రావుల అధ్యక్షతన సమావేశం జరిగింది.కాగా సమీక్ష సమావేశంలో ఆలయ ఆదికారులతో కూడా సమీక్షించి పలు అంశాలపై సలహాలు,సూచనలు చేశారు. అనంతరం ఆధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు విలేఖర్లతో మాట్లడుతూ 14 తీర్మానాలు ప్రవేశపెట్టగా 11 అంశాలను అమోదించడం జరిగిందని రెండు వాయిదా,1 అంశాన్ని తిరస్కరించడం జరిగిందని చెప్పారు.స్థానిక చెంచులకు నెలలో చివరి వారంలో ఒకరోజు స్పర్శదర్శనం ఉచితంగా కల్పించి వారికి ఆలయ తరుపున ఒక ఐడి కార్డును అందజేసే విదంగా బోర్డు తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. జనవరి 12 నుండి 18వ తేది వరకు మకర సంక్రాంతి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తీర్మాణం చేయడం జరిగిందని అన్నారు.నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం,శివపురం గ్రామంలోని శ్రీ కోలనుభారతి ఆలయంను శ్రీశైలదేవస్థానం దత్తత్తు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిక మేరకు ధర్మకర్తల మండలి తీరా ్మణం చేయడం జరిగిందని చెప్పారు.సదరు దేవాలయంకు సంబందించిన భూములు, వెండి, బంగారు, నగదు, ఎఫ్‌డిఆర్‌లు దేవస్థానం ఏర్పాటు చేసిన ఆధికారులను ధర్మకర్తల మండలి సమక్షంలో స్వాదీనం చేసుకోవడం కోలనుభారతి ఆలయంను అన్ని విధాలుగా అబివృద్ధిపరచడం,భక్తులకు కనీస సదుపాయాలు కల్పించడంపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబరచాలని తీర్మాణం చేయడం జరిగిందని అన్నారు.గత సమావేశంలో తీర్మాణం చేసిన విధంగా డిసెంబరు 01వ తేది నుండి స్పర్శదర్శనం టికెట్టుపై వచ్చే భక్తులకు రెండు 100గ్రాముల లడ్డులను,రూ.300 టికెట్లును తీసుకొని వచ్చే భక్తులకు 100గ్రాముల ఒక లడ్డును ఉచితంగా ఇవ్వాలని అమొదం తెలిపిందన్నారు.ఆలయం లోపల గోకులం అదునీకరణకు హైదరాబాదు దాత నాగకనకదుర్గ ప్రసాద్ సాయి సిల్క్ కళామందిరం వారి సహకారంతో నూతనంగా ఆదునీకరించేందుకు సమ్మతం తెలియపరచడం జరిగిందన్నారు.వారికి ఆలయ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరుగుతుందన్నారు.సామాన్య భక్తులకు కూడా దర్శనం విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు శ్రీఘ్రంగా దర్శనం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.శివసేవకుల ద్వారా ఉచిత హెల్పడేస్క్‌ను 4,5,చోట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని వ్యాక్యనించారు.సిఆర్‌ఓ ఆఫీసులో కూడా ఒక డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని,భక్తుల నుండి పిర్యాదులు తీసుకునేందుకు మూడు,నాలుగు చోట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీస్వామివార్ల ప్రధానర్చకులు, అధికారులు,ప్రత్యేక ఆహ్వానితులు,సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు,భరద్వాజశర్మ,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాల మంజూరుకు చర్యలు తీసుకోవాలి

**నంద్యాల, నవంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేషపెట్టిన హౌసింగ్ కొత్త స్కీమ్ గురించి ప్రజలకు పూర్తి అవగాహణ కల్పించి అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని తహశీలుదారులకు కలెక్టరు రాజకుమారి అదేశాలు జారీ చేశారు,. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలునందు జిల్లా కలెర్టరు రాజకుమారి తహాశీలుదార్లతో పలు రెవెన్యు అంశాలపై రివ్యూ నిర్వహించారు.ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్లుతుందని హౌసింగ్ నూతన విదివిదానాల ద్వారా రూరల్‌పరిదిలో ఉండే లబ్దిదారులకు 2సెంట్లు అర్బన్ పరిదిలో ఉండే లబ్దిదారులకు3సెంట్లు చెప్పున ఇంటి స్థలం కేటాయించడము జరుగుతుందన్నారు. కావున హౌసింగ్‌కొత్త స్కీమ్ గురించి ప్రజా ప్రతినిదుల ద్వారా అబ్దిదారులకు అవగామణ కల్పించాలని తమశీలుదారు లకు సూచించారు లబ్దిదారులుఅయా పరిదిలో సచివాలయ లో ఇంటి స్థలాలకు అన్‌లైన్ అప్లై చేసుకునే విదముగా వారికి తెలియ చేయాలన్నారు. ప్రతి సోమవారము తహాశీలుదారు కార్యాలయంలో నిర్వహించే పిజిఅర్‌యస్‌కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే దరఖాస్తులను అన్‌లైన్ చేసి వారికి రశీదు ఇవ్వాలన్నారు.తహాశీలుదారు కార్యాలయంలో అర్జిదారుల దరఖాస్తులను అన్‌లైన్ చేయకుండా బాదితులకు సకాలంలో న్యాయం చేయకపోవడముతో వారు జిల్లా కేంద్రములో జరిగే పిజిఅర్‌యస్ కార్యక్రమానికి వస్తున్నారన్నారు. ప్రజల సమస్యలు అయా మండల పరిదిలో పరిష్కారము అయినట్లేయితే బాదితులు ఎన్నో వ్యవ ప్రయాసాలకు ఓర్చి జిల్లా కేంద్రాలకు రావల్సిన అవసరము ఉందన్నారు .మండల కేంద్రాలలో బాదితులసమస్యలపై అదికారులు సరిగా స్పందించక పోవడముతో .జిల్లా కేంద్రాలకు వస్తున్నారని ఇక నుంచి ప్రతి తహాశీలుదారు కార్యాలయములో ప్రజలుఇచ్చే అర్జిని అన్‌లైనన చేసి వారికి రశీదు ఇచ్చ నిర్దేశించిన గడువు లోపల వారి సమస్య పరిష్కారమునకు చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఅర్‌యస్ అర్జీలను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.జిల్లాలో భూసమస్యలపై రెవున్యు సబ్బంది వెంటనే స్పందించి సమస్యలు పరిస్కరించాలన్నారు. పట్టా భూములను 22ఏ లో చేర్చడానికి వీలు లేదని అలా ఎక్కడైనా జరిగినట్లయితే వెంనే 22ఏ లో నుంచి పట్టాభూములను తొంటలగించాలన్నారు. ఇకనుండి కార్యాలయపు ఫైళ్లన్నీ సంబందిత అదికారుల ఈ సైన్ లతో ఈ అఫీసు ద్వారానే తమకు సమర్పించాల కలెక్టరు తహాశీలుదారుకు అదేశించారు.జిల్లా ర్యాంకింగ్ కూడా ఈఅఫీస్ ఫైళ్లసంతృప్తి స్థాయిలో పిర్యాదుల పరిస్కారంపై అదారపడి ఉంటుందటన్నారు. జిల్లాలో శాశ్వత కుల దృవీరణ పత్రాలకు వచ్చిన దరఖాస్తులను జాగ్రతంగా పరిశీలించిఅర్హులందరికి కులదృవీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు.

# రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం -ఎమ్మెల్యే

**– రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వై.ఎస్.జగన్**

**నందికొట్కూరు,నవంబరు 19, ప్రభాతవార్త:**



రైతన్నలకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, హంద్రీనీవా ద్వారా సీమకు త్రాగు సాగు నీరు అంధించడం జరుగుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం స్తానిక మార్కెట్‌యార్డు జరిగిన అన్నదాత సుఖీభవ 2వ విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అన్ని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మాజీ సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాభిన్నం చేశాడని, దానిని గాడిలో పెట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నాడని, రైతులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, నిరుద్యోగులను ఆదుకునేందుకు మెగా డియస్సీ నిర్వహించామని, నేడు పంచాయితీరాజ్ శాఖలో వేల పోష్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వస్తుందని, 2025-26 నిరుద్యోగులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళికతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకకాల అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కింద 2వ విడతలో రూ.7 వేలు సి.ఎం. చంద్రబాబునాయుడు కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలోని దాసరిపల్లి గ్రామంలో నిధులు విడుదల చేస్తున్నారని, అన్నదాత కుటంబాలలో ఆనందం చూడడంమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం నియోజకవర్గం రైతాంగానికి సంభంధించిన 36734 మంది రైతులకు గాను రూ.24.94 కోట్లు చెక్కును రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ కన్వీనర్లు మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, గుంద్రెడ్డి మోహన్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, లింగస్వామిగైడ్, పార్టీ పరిశీలకుడు దేవల్ల మురళీ, సహకార సొసైటి చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, గోవిందు. వివిధ మండల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం



**కర్నూలు నవంబర్ 19 ప్రభాతవార్త**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ మహా ఉద్యమం సందర్భంగా కర్నూలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి నవైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్.వి. మోహన్ రెడ్డి ప్రజల విద్య-వైద్య హక్కుల పరిరక్షణ కోసం శంఖారావం చేస్తూ సంతకం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ మహా పోరాటానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు చంద్రబాబు వారి అనుచరులకు కట్టబెట్టి డబ్బులు దండుకోవాలని దురుద్దేశంతో ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకున్నారని ధ్వజమెత్తారు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన చంద్రబాబుకు కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి, అదిములపు సతీష్, మణిగంధి తో పాటు పలువురు నాయకులు,పాల్గొన్నారు.

# దివ్యాంగుల పాఠశాలను సంధర్శించిన జిల్లా జడ్జి



**నందికొట్కూరు,నవంబరు 19,ప్రభాతవార్త:** న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి,కబర్థి సూచనల మేరకు కార్యదర్శి జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి బుధవారం పట్టణంలోని దివ్యాంగుల పాఠశాలను సంధర్శించారు, ఈ సంధర్భంగా జడ్జి వారికి అందుతున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నరు. పిల్లలకు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే నేరుగా జిల్లా న్యాయసేవ అధికార సంస్థను గానీ లేదా టోల్ ఫ్రీ నెంబరు 15100 కైనా ఫోన్ చేసి వారి సమసస్యను తెలుపుకోవచ్చునన్నారు. జిల్లా న్యాయ సేవాది అధికార సంస్థ ఎల్లప్పుడు దివ్యాంగులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అధాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ జిల్లా జడ్జి మోహన్‌రావు,నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జి దివ్య, మండల విద్యాధికారి పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**



**కౌతాళం, నవంబరు19, ప్రభాతవార్త;** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రమైన కౌతాళంలో పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద అన్నదాతల పెట్టుబడి సాయం రెండో విడతల విడుదల సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి మెగా చెక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాలకు సేవ చేయడం మా బాధ్యత అని, సేవ చేయడం అంటే భగవంతుడికి సేవ చేసినట్లేనని చెప్పారు. గత ప్రభుత్వం మాటలు తప్పా ఆచరణ లేదని, అభివృద్ధిని గాలికొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తుందన్నారు. ఇది రైతుల పట్ల ఉండే చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మంత్రాలయంలోని నాలుగు మండలాల లబ్ధిదారులకు రూ.27.616 కోట్లు చెక్కును వ్యవసాయ అధికారులు ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు సురేష్‌నాయుడు, బీజేపీ జనసేన ఇన్‌చార్జి లక్ష్మణ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్‌లు వెంకటపతిరాజు, బోయ మారెప్ప, టీబీపీ చైర్మన్ టిప్పుసుల్తాన్, సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, పట్టాభి, కురువ వీరేష్, సతీష్‌నాయుడు, మార్కెట్‌యార్డు చైర్మన్ నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్

**: మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుశిక్ష తప్పదు..**

**: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు నవంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి :**



రోడ్డు ప్రమాదాల నివారణకు కర్నూలు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు ముమ్మరం చేశారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీసులు పలు ప్రాంతాల్లో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఇప్పటినుండి ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు 1 నెల రోజుల పాటు జైలు శిక్ష ఉండే విధంగా గట్టి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. 2025 జనవరి నుండి నవంబర్ 17 వ తేది వరకు 8,051 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు.